APTEL/25/A2844

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 01  సంచిక : 23  క్రిష్ణా, గురువారం 16-10-2025  పేజీలు : 4  వెల. 2 /-




# నేడు ఏపీలో మోదీ పర్యటన



**అమరావతి, అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ : :** ఏపీలో రేపు (గురువారం) ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (బుధవారం) టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నేతలకు పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి. రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు.

రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

## పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టాం:



**అమరావతి, అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ శాఖ పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ఈ రోజు(బుధవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌తో వారు పలు కీలక అంశాలపై చర్చించారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టినందుకు పవన్ కల్యాణ్‌కి ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. 10వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ పవన్ కల్యాణ్ నూతన ఉత్తేజాన్నిఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని కొనియాడారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పవన్ కల్యాణ్ పునర్వ్యవస్థీకరణ చేపట్టారని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## 190 కొత్త 108 వాహనాలను త్వరలో ప్రారంభిస్తాం:



**అమరావతి, అక్టోబర్ 15క్రైమ్ కౌంటర్ న్యూస్ :** రాష్ట్రంలో 190 కొత్త 108 వాహనాలను త్వరలో ప్రారంభించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో క్షతగాత్రులను మరింత వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు అవకాశం ఏర్పడుతుందని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో డొక్కు తుక్కుగా తయారై, తరచూ

2లో

## ఏపీ పర్యటనపై ప్రధాని మోదీ తెలుగులో ఆసక్తికర ట్వీట్



**కర్నూలు,అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు(అక్టోబర్ 16)వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతోపాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ పెట్టారు.

## తీరనున్న ఉల్లి రైతు కష్టాలు..

కడప, అక్టోబర్ 15: ఉల్లి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక ఉమ్మడి కడప జిల్లా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రైతు సమస్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రసారం చేసింది. దాంతో కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించింది. కర్నూలు జిల్లాలోని ఉల్లి రైతులకు అందిస్తున్న ప్యాకేజీ కడప జిల్లాలోని రైతులకు సైతం వర్తించేలా నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో కడప జిల్లాలోని ఉల్లి రైతులకు కూడా హెక్టారుకు రూ.50 వేలు ధర అందనుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం మరికొన్ని గంటల్లో జారీ చేయనుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఉల్లి పంటను రాయలసీమలోని

2లో

## బులెట్ ట్రైన్‌లా దూసుకెళ్తున్నాం..



**అమరావతి, అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** చరిత్ర సృష్టించాలి అంటే అది చంద్రబాబు వల్లే సాధ్యం అవుతుందని మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... గూగుల్ డేటా సంస్థ విశాఖకు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. 'మా లక్ష్యం ఒకటే.. ఒకటే రాజధాని' అని స్పష్టం చేశారు. ఎకరా భూమి 5 లక్షలకు 300 వందల ఎకరాలు ఇచ్చామని.. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. ఎలక్ట్రానిక్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారబోతోందన్నారు. గ్రేటర్ విశాఖ 10 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి సాధించిందని వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్‌కు కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

ఏపీకి పరిశ్రమల రాక...

గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మార్చబోతుందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఏపీకి పరిశ్రమలు తరలివస్తున్నాయన్నారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదని.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయని అన్నారు. గూగుల్ పెట్టుబడి వల్ల లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యానని.. గూగుల్ ప్రతినిధులకు డేటా సెంటర్ స్థలాన్ని చూపించామని వెల్లడించారు. ఇది జరిగిన నెలరోజుల్లో యూఎస్‌కు వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిసినట్లు తెలిపారు. 2024 నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారని.. ఇదే అంశంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారని చెప్పుకొచ్చారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైందన్నారు. భారీ పెట్టుబడులపై అన్నిచోట్ల చర్చలు జరుగుతున్నాయన్నారు మంత్రి. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం...

2లో

## ప్రధాని ఏపీ పర్యటన.. కొత్త అవకాశాలకు ద్వారమన్న మంత్రి

**కర్నూలు, అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు (గురువారం) జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కాగా.. రేపు ప్రధాని మోదీ ఉమ్మడి

2లో



## పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, అక్టోబర్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 16 సీట్లు టీడీపీకి పట్టం కట్టారని.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంతా కలిసి పని

2లో



# డబుల్ ఇంజిన్ కాదు..

## బులెట్ ట్రైన్‌లా దూసుకెళ్తున్నాం..

నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయని ప్రకటించారు మంత్రి లోకేష్. బెంగుళూరులో ఉండలేమంటూ కొన్ని సంస్థలు చేస్తున్న ప్రకటనలకు సంబంధించి ఏపీలో వచ్చే నెలలో శుభవార్తలు ఉంటాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ పనిచేస్తుంటే ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బులెట్ ట్రైన్ వేగంతో దూసుకెళు_న్నామన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి సంస్థలకు 99 పైసలకు భూముల లీజుకు ఇవ్వటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసమే ఇలా చేస్తున్నామని వివరించారు. ప్రిజనరీకి విజనరీకి మధ్య తేడా ప్రజలు గమనించాలన్నారు. విజనరీ ఆలోచనలకు హైదరాబాద్ ఓ ఉదాహరణగా చెప్పుకొచ్చారు. పరిశ్రమల్ని తరిమేయటం, వచ్చే పరిశ్రమల్ని అడ్డుకోవటమే ప్రిజనరీ ఆలోచన అంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు.

వాటిని నమ్మే పరిస్థితి లేదు..

ఐదేళ్లలో గూగుల్ మొత్తం 15బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకంటే భిన్నంగా ప్రత్యేక రాయితీలు ఇస్తున్నామన్నారు. గూగుల్‌తో ఒప్పందానికి నెల రోజుల కాలవ్యవధి పెట్టుకున్నామని.. ఒక నెల సమయం అదనంగా పట్టిందని తెలిపారు. డేటా సెంటర్లు, ఏఐ విధానాలకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థ సిలబస్‌లో మార్పులు తెస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దంటూ వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు పెట్టే తప్పుడు మెయిల్స్ ఇప్పుడు పెట్టుబడిదారులు ఎవ్వరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. డేటా సెంటర్ అంటే ఏంటో గత కోడిగుడ్డు మంత్రికి తెలుసా అంటూ మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఏపీ పర్యటనపై ప్రధాని మోదీ తెలుగులో ఆసక్తికర ట్వీట్

మరమ్మతులకు గురవుతున్న అంబులెన్స్‌లను తొలగించి, వాటి స్థానంలో కొత్త అంబులెన్స్‌లు నడుపుతామని తెలిపారు. తద్వారా గోల్డెన్ అవర్‌లోనే క్షతగాత్రులు ఆస్పత్రులకు చేరుకుని వైద్యం పొందుతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 650 అంబులెన్స్‌లు నడుస్తున్నాయని, పాత వాటిని తొలగిస్తే కొత్త వాటితో కలిపి వాహనాల సంఖ్య 731కు చేరుకుందని వివరించారు. గత ప్రభుత్వంలో నీలం, ఆకుపచ్చ రంగుల్లో అంబులెన్స్‌లు ఉండేవని, కొత్త అంబులెన్స్‌లు జాతీయ అంబులెన్స్ కోడ్ ప్రకారం తెలుగు, ఎరుపు రంగుల్లో ఉంటాయని తెలిపారు.

# ప్రధాని ఏపీ పర్యటన.. కొత్త అవకాశాలకు ద్వారమన్న మంత్రి

కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# తీరనున్న ఉల్లి రైతు కష్టాలు..

కర్నూలు జిల్లాలో అత్యధిక భాగం సాగు చేస్తారన్న సంగతి అందరికి తెలిసిందే. అలాగే కడప జిల్లాలో సైతం ఈ పంటను రైతులు పండిస్తారు. అయితే ఈ ఏడాది మార్కెట్‌లో ఉల్లికి ధర లేకుండా పోయింది. దీంతో సాగు చేసిన రైతులు ఈ పంటను రహదారులు, కాల్వల్లో పడేశారు. అందుకు సంబంధించిన చిత్రాలు, వార్తా కథనాలు మీడియాలో సోషల్ మీడియాలో సైతం వైరల్ అయినాయి. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా అధికారులు రంగంలోకి దిగి ఉల్లి రైతుల కోసం మద్దతుగా చర్యలు చేపట్టారు.అయితే వైపరీత్యాల నిధుల కింద కేంద్ర ప్రభుత్వం హెక్టారుకు రూ. 17, 500 ఇస్తుంది. అందుకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు రూ. 32, 500 మంజూరు చేయనుంది. ఈ నగదు మొత్తం రూ. 50 వేల సాయం రైతుల ఖాతాల్లోకి జమ కానుంది. అంటే ఉల్లి పంట ఎంత ధరకు విక్రయించినా.. ఈ సాయం రైతులకు అందనుంది. ఇంకోవైపు కర్నూలు జిల్లాలో ఉల్లి పంట సాగు చేసిన రైతుల వివరాలకు సంబంధించిన సర్వేను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసింది. ఈ డేటా ఆధారంగా అర్హులైన ఉల్లి రైతులకు ఈ సాయం అందించనుంది. అదే విధంగా కడప జిల్లాలోని ఉల్లి రైతులకు సైతం ఇదే పద్ధతిని ప్రభుత్వం అనుసరించనుంది. ఉల్లి కిలో ధర చాలా స్వల్పంగా ఉండడంతో.. రైతులకు పెట్టుబడులు సైతం తిరిగి పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రభుత్వ సాయం అందడంతో ఉల్లి రైతులకు ఉపశమనం లభించనుంది.

# పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్:

చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలతో పాటు, ఏపీలోనూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్‌కు విశాఖ వేదిక కావడం గొప్ప విషయమని.. అమెరికా తర్వాత ఏపీకే ఈ డేటా సెంటర్ రాబోతుందని తెలిపారు. సముద్ర గర్భం ద్వారా కేబుల్ వేసి, ప్రపంచం మొత్తం లింక్ చేయబోతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల తెలుగు వాడి ప్రతిష్ట విశ్వ వ్యాప్తం అవుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ విప్లవం తీసుకు వచ్చినప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారని గుర్తుచేశారు.ఇరవై ఏళ్లల్లో హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో అందరూ చూశారన్నారు. ఇప్పుడు పదేళ్లల్లో ఏపీ స్వరూపం మొత్తం మారిపోతుందని తెలిపారు. రాయలసీమలోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటుకు అనేక మంది ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబు సారధ్యంలో అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తుంటే... ఏపీకి పెట్టుబడులు పెట్టడం జగన్‌కు నచ్చడం లేదని విమర్శించారు. అందుకే వారి పార్టీల నాయకులతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోడి గుడ్డు పెట్టాలి, పొదగాలి అన్న మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు అసలు మాట్లాడే అర్హత ఉందా అని అన్నారు. నవంబర్ 15న ఇన్వెస్ట్‌మెంట్ మీట్ విశాఖలో జరగబోతోందని.. ఆర్థిక రాజధానిగా విశాఖ ఆదర్శంగా నిలవబోతుందని అన్నారు మంత్రి.సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి సీఎం పెద్ద పీట వేశారన్నారు. ఇవన్నీ చూడలేక రాష్ట్రంలో అస్థిరిత పరిస్థితిని తీసుకువచ్చేందుకు వైసీపీ కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. నకిలీ మద్యం విషయంలో జనార్ధన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ అందరూ చూశారని.. తప్పకుండా త్వరలోనే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# రక్షిత నీటి పధకం చెరువు పెన్సింగ్ పనులకు భూమి పూజ

**పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 15** కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం గూడూరు మండలం ముక్కొల్లు సామూహిక రక్షిత నీటి పథకం చెరువు చుట్టూ రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన పెన్సింగ్ పనులకు సర్పంచ్ సమ్మెట జయవర్ధన్ భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయవర్ధన్ మాట్లాడుతూ ముక్కొల్లు గ్రామ అభివృద్ధికి జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఉప్పాల హారిక, రాము లు రూ .65.75 లక్షలు మంజూరు చేశారన్నారు. ముక్కొల్లు సామూహిక రక్షిత నీటి పధకం ఫిల్టర్ బెడ్ ఆధునీకరణకు రూ. 20 లక్షలు, రక్షిత నీటి పథకం చెరువు చుట్టూ పెన్సింగ్ నిర్మాణానికి రూ. 20 లక్షలు, గ్రామం లో అంతర్గత జి.ఎస్.పి రోడ్డులు నిర్మాణానికి రూ. 12 లక్షలు, సిమెంట్ రోడ్ నిర్మాణానికి రూ 8.75 లక్షలు, స్మశాన వాటికలో షెల్టర్ నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే రక్షిత నీటి పధకం ఫిల్టర్ బెడ్ ఆధునీకరణ, సిమెంట్ రోడ్, జి ఎస్ పి రోడ్డులు నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ముక్కోలు గ్రామానికి ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఉప్పాల హారిక,



రాము లకు పంచాయతీ తరపున కృత్ఙతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు:కూటమి నాయకులు

## గుడివాడలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై... కూటమినేతల ప్రచారం

## పట్టణ ప్రధాన రహదారుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు





**గుడివాడ,(క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 15** కంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ప్రజల ఆదాయం పెరిగిందని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని కూటమి నాయకులు బుధవారం చేపట్టారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి అబ్జర్వర్ నూకాలమ్మ తదితర కూటమి నేతలు గుడివాడ ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సందర్భంగా వ్యాపార దుకాణాల వద్దకు వెళ్లిన నాయకులు జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలు వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. జీఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల వివరాలను వ్యాపారస్తులు ప్రజలకు తెలియజేయాలని కూటమీ నాయకులు సూచించారు.

ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి శ్రీకాంత్, పార్టీ అబ్జర్వర్ నూకాలమ్మ మీడియాతో మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జిఎస్టి) తగ్గించి ప్రజలకు పన్నుల భారం నుంచి ఉపశమనం కలిగించిందన్నారు. గతంలో కమర్షియల్, సెంట్రల్, స్టేట్, వ్యాట్ వంటి అనేక పన్నులు ఉండేవని, అయితే 2014లో ఒకే దేశం ఒకే పన్ను విధానంతో నాడు కేంద్ర ప్రభుత్వం జిఎస్టి అమలు చేసిందని నాయకులు గుర్తు చేశారు.

జీఎస్టీ తగ్గింపుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ అది ప్రజల ఆదాయంగా చేరిందన్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామన్నారు.

జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై పట్టణ స్థాయి నుంచి గ్రామాల స్థాయి వరకు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, గుడివాడ టౌన్, రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గోకవరపు సునీల్,మజ్జాడ నాగరాజు, పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్,గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్,పోలవరపు వెంకటరావు, జిల్లా బిజెపి కార్యదర్శి అంగడాల సతీష్, సత్య సాయి, సర్కార్,మున్వర్,జబిన్, పోలసి ఉమ,తదితరులు పాల్గొన్నారు.

# భూసార పథకం గురించి వివరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 15** ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం భూమి ఆరోగ్యం మరియు భూసార పథకం గురించి వివరించడానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కృష్ణాజిల్లా మనోహర్ రావు , జిల్లా వనరుల కేంద్రం నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతిరమణి , వ్యవసాయ అధికారి పద్మజారాణి మరియు పెడన మండల వ్యవసాయ అధికారిని ఎస్. జెన్నీ నడుపూరు సచివాలయం నందు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మనోహర్ రావు రైతులకు వివరించారు. మట్టి నమూనాల ప్రాముఖ్యత, మట్టి నమూనాలు ఎట్లా సేకరించాలో రైతులకు జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతిరామణి వివరించారు. సాయిల్ హెల్త్ కార్డులు గురించి ఏవో పద్మజారాణి వివరించారు. రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎస్ జెన్నీ తెలిపారు. పెడన మండలానికి మొత్తం 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కూడా



తెలిపారు. ఈ కార్యక్రమాని గ్రామ టీడీపీ అధ్యక్షులు కన్నెపోటి సాయి కిరణ్ , నీటి సంఘం అధ్యక్షులు పరసావెంకటేశ్వరరావు ,నడుపూరు గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ బొమ్మ గోపికి బోలియశెట్టి శ్రీకాంత్ ఆర్థిక సాయం..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 15(క్రైం కౌంటర్ డెస్క్):** ప్రజా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి బొమ్మ గోపి ఇటీవల సర్జరీ చేపించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు, వారహి యాత్ర మీడియా కో ఆర్డినేటర్ బోలియశెట్టి శ్రీకాంత్ తుమ్మలపాలెంలోని గోపి నివాసనికి

## జర్నలిస్టులకు అండగా ఉంటానన్న శ్రీకాంత్..

వెళ్లి పరామర్శి%శీ%చి ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో శ్రీకాంత్ ముందు ఉంటారని, గోపికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఎప్పుడు తన వంతు అండగా ఉంటారని తెలిపారు. ఆర్థిక సాయం చేసిన శ్రీకాంత్ కు ప్రజా ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక ధ`న్యవాదము లు తెలిపారు. గోపీకి 5 వేలు ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు ఎం. రాఘవులు, కోశాధికారి కౌముది, సభ్యులు ఎం. రమేష్ పాల్గొన్నారు.



# గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో ప్రతి రోజూ లక్కీడ్రా...



**కొనుగోలుదారులకు ఆకర్షణీయ బహుమతుల బొనాంజా..**
**చివరిరోజు బంపర్ డ్రాలో విజేతకు స్కూటీ బహుమతి..!**
**సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఉత్సవాలను సద్వినియోగం చేసుకోండి..**
**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీషా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, అక్టోబర్ 15(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఈ నెల 13న నగరంలోని పున్నమిఘాట్‌లో ప్రారంభమైన గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో ప్రతిరోజూ లక్కీడ్రా నిర్వహిస్తున్నామని కొనుగోలుదారులు ఆకర్షణీయమైన బహుమతులు సొంతం చేసుకుంటున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు.

సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి మార్గనిర్దేశనంతో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపింగ్ ఫెస్టివల్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్థానిక హస్తకళాకారుల ఉత్పత్తులు వంటి స్టాళ్లు ఉన్నాయని.. ప్రజలు ఈ ఫెస్ట్‌ను సందర్శించి వినోదంతో పాటు ప్రత్యేక ఆఫర్లు, జీఎస్టీ సేవింగ్స్‌తో షాపింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలుపై కూపన్లు అందించి ప్రతిరోజూ లక్కీడ్రా తీసి విజేతలను ఎంపికచేసి ఆకర్షణీయ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఫెస్టివల్ చివరిరోజు బంపర్‌డ్రా నిర్వహించి విజేతకు స్కూటీ బహుకరించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు తగ్గిన జీఎస్టీ రేట్లతో, ప్రత్యేక రాయితీలతో వ్యాపార, వాణిజ్య సంస్థలు అందిస్తున్నాయని.. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు లక్కీడ్రా వంటి మనోరంజక కార్యక్రమాల ద్వారా సందర్శకులు, కొనుగోలుదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఫెస్ట్‌ను విజయవంతంగా ముందుకుతీసుకెళ్తున్న స్టాళ్ల యజమానులకు, సందర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జేసీ ఇలక్కియ పేర్కొన్నారు.

# కోటి సంతకాల సేకరణ ఉప్పల రాము



**పెడన,(క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 15**కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం కృతివెన్ను మండలం,పడతడిక గ్రామం,కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల రాము మన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగా కృత్తివెన్ను మండలం, పడతడిక గ్రామంలో సుమారుగా 400 సంతకలు సేకరించాలని కోరిన పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీసైల్ మ్యాన్ అఫ్ ఇండియా ఏ పి జె అబ్దుల్ కాలం కి ఘననివాళి..!

**రామన్నపేట(గుడిమెట్ల) గ్రామంలో భారత మాజీ రాష్ట్రపతి 'అబ్దుల్ కాలం' శిలాస్తూపం ఏర్పాటు చేసిన ముస్లిం యువత..!**
**ముఖ్యఅతిథి గా పాల్గొని అబ్దుల్ కాలం విగ్రహానికి పూలమాల వేసి నివాళిఅర్పించిన ఎస్ఐ ధర్మరాజు..**







**ఎన్టీఆర్ జిల్లా,చందర్లపాడు,అక్టోబర్ 15(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** చందర్లపాడు మండలం రామన్నపేట (గుడిమెట్ల)గ్రామంలో బుధవారం నాడు ముస్లిం యువత మీసైల్ మ్యాన్ అఫ్ ఇండియా, మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కాలం జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ ధర్మరాజు పాల్గున్నారు. తోలుతా అబ్దుల్ కాలం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించరు. గ్రామ ముస్లిం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి గ్రామస్తులు మద్దతుగా నిలవడంతో వారి ఐక్యత కు ఎస్ ఐ ధర్మరాజు హర్షం వ్యక్తం చేసారు. ఈ కారిక్రమంలో పెద్దఎత్తున గ్రామ పెద్దలు, యువత మరియు కులామతాలకు అతీతంగా గ్రామస్తులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.

# మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో, బెల్ సంస్థ సహకారంతో - మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో త్వరలో 6.50 కోట్లతో క్యాథ్ లాబ్ ఏర్పాటు




**మచిలీపట్నం,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 15** మచిలీపట్టణం పార్లమెంట్ ప్రజల ఆరోగ్య భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను ఇచ్చే మన పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు అరచేత పట్టుకుని విజయవాడ వైపు పరుగెడుతున్న ప్రజల కొరకు మన మచిలీపట్టణం సర్వజన ఆసుపత్రి నందు గుండె సంబంధిత పరీక్షల కొరకు ప్రత్యేకగది నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించి, త్వరలోనే బెల్ సంస్థ సహకారంతో యాంజియోగ్రామ్/ యాంజియోప్లాస్టీ పరీక్షలు నిర్వహించేందుకు రూ . 6. 50 కోట్లతో క్యాథ్ లాబ్ ఏర్పాటు చేయనున్నారు.

# ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి

**రైతులు సత్వరం నమోదు చేసుకోవాలి**
**- అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఐరోపా దేశాలకు ఎగుమతి**
**- మత్స్యశాఖ కమిషనర్ రామశంకరనాయక్**



**మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15** ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి అని మత్స్యశాఖ కమిషనర్ రామశంకరనాయక్ అన్నారు. ఆక్వా జోన్ మ్యాపింగ్ సర్వే ద్వారానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. మచిలీపట్నంలో ఎఫ్‌డీవోలు, ఏడీలు, సాగర మిత్రలతో జిల్లా స్థారు సమీక్షా సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రామ శంకర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5,97,690 ఎకరాల్లో ఆక్వా సాగవుతుంటే, ఇప్పటికి కేవలం 2, 40, 390 ఎకరాలు మాత్రమే ఆన్‌లైన్‌లో అయ్యాయన్నారు. వాస్తవానికి 16వ తేదీతో గడువు ముగుస్తుందని, అయితే ప్రభుత్వం మరో 15 రోజులు గడువు పొడిగిస్తుందన్నారు. గ్రామస్థాయిలో పడవల సంఖ్య, సాగు విస్తీర్ణం, ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో చెరువుల్లో సాగవుతున్న చేపల సాగు విస్తీర్ణ వివరాలను కూడా ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. పండుతున్న రొయ్యలు, చేపల వివరాలు సత్వరం నమోదు చేయాలన్నారు. అమెరికాకు రొయ్యలు, చేపల ఎగుమతులు ఆగిపోయినందున ఆక్వా రైతులు నష్టపోకుండా నూతన ప్రణాళిక రూపొందించామన్నారు. ఐరోపా ఖండంలోని దేశాలకు ఎగుమతులు పంపేందుకు యోచిస్తున్నామన్నారు. ఇందుకు గాను రైతులు పండించే రొయ్యలు గ్లోబల్ ప్రమాణాలకు తగిన వి?ధంగా పండించాలన్నారు. మత్స్య సహకార సంఘాలు ఇందుకు చొరవ చూపాలని కోరారు. ఎన్‌ఎఫ్‌డీపీ కింద నమోదు చేస్తే పీఎఫ్ఎంఎస్ స్కీం కింద ఇన్సూరెన్స్ కవరేజి వచ్చే అవకాశం ఉందన్నారు. క్లస్టర్ స్థాయిలో రైతులను చైతన్య పరచాలన్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ సాగయ్యే కొత్తరకం రొయ్యలను తీసుకుని వస్తున్నామన్నారు. మోడల్ హేచరీల్లో నాణ్యత గల రొయ్యల పిల్లలను పెంచి రైతులకు అందించాల్సి ఉందన్నారు. రొయ్యల పిల్లలకు వచ్చే వ్యాధులను గుర్తించేందుకు సైంటిస్టులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వివరించారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన వర్తింప జేసేందుకు అధికారులందరూ సహకరించాలన్నారు. ఐరోపా, జపాన్, సౌత కొరియా, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్‌లకు ఎగుమతి చేసేందుకు ఎంపెడా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ ఏ.నాగరాజా తదితరులు మాట్లాడారు. కాగా సాంకేతిక ఇబ్బందుల వల్ల ఆశించినంతగా ఆక్వా సాగు నమోదు కావడం లేదని, సాగర మిత్రలు, ఎఫ్‌డీవోలు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సాఫ్ట్‌వేర్‌లోని ఇబ్బందులను సరిచేసి వేగవంతంగా నమోదు చేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

# నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయిన మాజీ మంత్రి జోగి రమేష్



**పెడన,( క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 15** నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయి ఇంకా బొంకడం ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. మచిలీపట్నంలోని తన స్వగృహంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ హయాంలో అక్రమంగా బిల్లులు లేకుండా కోట్లాది రూపాయలు జే బ్రాండ్ మద్యం అమ్మారని, దాని వల్ల వేలాది మద్యం ప్రియులు రోగాల బారిన పడ్డారన్నారు. అక్రమార్జనతో బంగారు బిస్కట్లు సంపాదించుకున్న సంగతి తేటతెల్లమయిందన్నారు. దక్షిణాఫ్రికా నుంచి నకిలీ మద్యం ఫార్ములాను తీసుకువచ్చి జనార్ధనరావుతో కలసి అడ్డదిడ్డంగా వ్యాపారం చేసి అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించేందుకు వేసిన పథకాలు తేటతెల్లమయ్యాయన్నారు. గతంలో అగ్రిగోల్డ్ కుంభకోణంలో చిక్కుకున్న జోగి రమేష్ తాజాగా జనార్ధనరావు స్టేట్మెంట్తో అక్రమార్జనలన్నీ తేటతెల్లమయ్యాయన్నారు. తంబళ్ళపల్లిలో అక్రమ మద్యం తయారీ కేంద్రం పెట్టి చంద్రబాబుపై బురద చల్లవచ్చన్న పన్నాగం విఫలమయిందన్నారు. టీడీపీ నాయకుడు జయచంద్రారెడ్డి సస్పెన్షన్ చేసిన అనంత

# ఘనంగా ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ గారి జయంతి వేడుకలు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 15 క్రిష్ణా :** భారత దేశపు 11 వ మాజీ రాష్ట్రపతి మరియు శాస్త్రవేడిత్త ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు పామూరు మండలం వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి సూచనలతో పామూరు మండలం వైయస్సార్సీపి పార్టీ ఆఫీస్ నందు ఘనంగా జరిపారు. ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధికారులు కల్లూరి రామిరెడ్డి బిరాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన. జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షేక్ చాంద్ బాషా ( బుజ్జి భాయ్), కో ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్ , సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య , శ్రీరామ్ శ్రీనివాసులు , షేక్ గయాజ్ , తుపాకుల ఆంజనేయులు , %వీ% 80 నాయబ్ రసూల్,నాగి రసూల్ ,గడ్డం వెంకట నారాయణ రెడ్డి , షేక్ నాగుర్ భాష , చింతంరెడ్డి బాలిరెడ్డి , షేక్ రసూల్ , వాకమల్ల కోటి రెడ్డి , షేక్ ఖాసిం పిర సుత్తినేని రమణయ్య , షేక్ కాలేషా , పాలేటి ప్రేమ్ కుమార్ ,ఆలా చిన్న సుబ్బారాయుడు ,పటాన్ రసూల్ ఖాన్ , షేక్ రసూల్ ,షేక్ మీరావలి , వైయస్సార్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినిమా



## సిద్ధుకి సినిమా అంటే పిచ్చి.. ఈ మూవీ చూసి టిల్లును మర్చిపోతారు.. రాశీ ఖన్నా.

సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రలలో నటిస్తున్న సినిమా తెలుసు కదా. నీరజా కోన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది చాలా స్పెషల్ ఫిలిం. నాకు కథ చాలా నచ్చింది. ఇందులో రాగానే క్యారెక్టర్ లో కనిపిస్తాను. నీరజ అద్భుతంగా రాసింది. నీరజ గారి విజన్ మీ అందరికీ నచ్చుతుంది. తన నుంచి మరిన్ని మంచి సినిమాలు రావాలని కోరుకుంటున్నాను. జ్ఞాన శేఖర్ గారు సినిమాని అద్భుతంగా విజువలైజ్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా ప్రొడ్యూసర్స్ విశ్వ గారికి కృతి గారికి థాంక్యూ. ఈ సినిమాకి వాళ్ళు బ్యాక్ బోన్. తమన్ గారు అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు రాశిఖన్నాతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. అంజలి క్యారెక్టర్ ని అద్భుతంగా పెర్ఫాం చేసింది. సిద్దు గారి జర్నీ ఇన్స్పిరేషన్. తను వండర్ఫుల్ కోస్టర్. తనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అక్టోబర్ 17న సినిమా థియేటర్స్ లో చూడండి తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ%ొ% తెలుసు కదా నా మనసుకు చాలా దగ్గర సినిమా. చాలా కష్టపడ్డాం. ఇంత అద్భుతమైన క్యారెక్టర్ చేసిన రాసినందుకు నీరజాకి థాంక్యూ. జ్ఞాన్ శేఖర్ గారు ప్రతి ఫ్రేమ్ ని ఒక పెయింటింగ్ లాగా తీశారు. తమన్ గారు హిట్ ఆల్బమ్ ఇచ్చారు. సిద్దు హర్ష శ్రీనిధి నన్ను అందరిని ఒక కొత్త కోణంలో చూస్తారు. శ్రీనిధి చాలా కష్టపడింది. తన బ్యూటిఫుల్ సోల్. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. సిద్ధుకి సినిమా అంటే పిచ్చి. అంత ఫ్యాక్షన్ ఉన్న కోస్టార్ ని నేను ఎప్పుడు చూడలేదు. ఈ సినిమా చూసిన తర్వాత మీరు టిల్లును కూడా మర్చిపోతారు. అక్టోబర్ 17న తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ.. విశ్వ గారికి కృతికి థాంక్యూ సో మచ్ ఫస్ట్ టైం డైరెక్టర్ కి వాళ్ళు ఇచ్చిన సపోర్టు మర్చిపోలేను ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం మా నిర్మాతలే సిద్దు లేకుండా ఈ సినిమా ఉండేది కాదు ఈ సినిమాకి తను బ్యాక్ బోన్ నిధి రాశికి థాంక్యూ వాళ్ళిద్దరూ ఈ ప్రాజెక్టుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఈ ముగ్గురు సినిమాకి పిల్లర్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు హర్ష క్యారెక్టర్ మీ అందరిని అలరిస్తుంది జ్ఞాన శేఖర్ గారు అద్భుతంగా విజువల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ అసెట్ రెండు పాటలు పెద్ద హిట్ అయ్యాయి బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంటుంది మేం తీసిన సినిమాని మాకు కొత్తగా చూపించింది ఎడిటర్ నవీన్ ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.






## ఈ కాంబినేషన్ మీకూ ఇష్టమా? ఐతే మీకు యమలోకానికి టికెట్ కన్ఫార్మ్

నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది క్రమంగా శరీరాన్ని లోపలి నుంచి క్షీణింపజేస్తుంది. ముఖ్యంగా కార్పొరేట్ కల్చర్‌లో టీ తాగుతూ సిగరెట్లు కాల్చడం ఒక ట్రెండ్‌గా మారింది. కొందరు దీనిని స్టేటస్ సింబల్‌గా కూడా భావిస్తుంటారు. బ్రేక్ టైంలో చాలా మంది ఒత్తిడిని తగ్గించడానికి సిగరెట్లు తాగుతూ, టీ లేదా కాఫీ తాగడం చాలా సందర్భాల్లో మీరూ చూసే ఉంటారు.

అయితే, ఈ అలవాటు గురించి నిపుణులు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. టీలోని కెఫిన్, సిగరెట్లలోని నికోటిన్ ఉంటుంది. ఈ రెండింటి కలయిక శరీరానికి చాలా హానికరం. ఇది క్రమంగా మీ ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని నిపుణులు అంటున్నారు. ధూమపానం ఊపిరితిత్తులకు ప్రమాదకరం. కానీ టీ లేదా కాఫీ వంటి కెఫిన్ కలిగిన పానీయాలతో ధూమపానం చేసినప్పుడు ఈ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నికోటిన్, కెఫిన్ కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోకి నికోటిన్ శోషణను గణనీయంగా పెంచుతుంది. ఇది శరీరానికి ఎక్కువ హాని కలిగిస్తుంది. ఈ కలయిక హృదయ స్పందన రేటును పెంచుతుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది.

దీనివల్ల కార్డియాక్ అరిథ్మియా, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా హానికరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులలో ఆక్సీకరణ ప్రక్రియలు పెరుగుతాయి. ఇది రెట్టింపు నష్టాన్ని కలిగిస్తుంది. టీ, సిగరెట్లు కలిపి తాగే అలవాటు ఉన్నవారికి కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వారికి ఒత్తిడి, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. టీ-సిగరెట్లు అన్నవాహిక క్యాన్సర్ ప్రమాదాన్ని 30 శాతం వరకు పెంచుతాయి.

టీలో యాంటీఆక్సిడెంట్లు అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. అయితే ధూమపానం చేస్తున్నప్పుడు టీ తాగడం వల్ల ఈ పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి టీ, సిగరెట్ల హానికరమైన అలవాటును వెంటనే మార్చుకోవడం అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అలవాటును క్రమంగా మానేయడానికి ప్రయత్నించాలి. ముందుగా మీరు తాగే టీ లేదా కాఫీ మొత్తాన్ని క్రమంగా తగ్గించి, ఆపై పూర్తిగా మానేయాలి. ఆ తర్వాత క్రమంగా ధూమపానం మానేయడం ప్రారంభించాలి. ఉదాహరణకు మీరు రోజుకు ఐదు నుంచి ఏడు సిగరెట్లు తాగితే దానిని క్రమంగా తగ్గించాలి. ధూమపానం చేసేవారి సహవాసాన్ని నివారించడం ఈ అలవాటును మానుకోవడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. శరీర అలసట, ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగించే టీ, సిగరెట్ల కలయిక మీ ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇప్పుడే ఈ అలవాటు మానేయడం మంచిది.



## తుప్పల్లో ఉందని చీప్‌గా చూడొద్దు.

మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది. అందువల్ల, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మందులతో పాటు, మీరు కొన్ని ఆయుర్వేద మూలికలతో అలాగే.. మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

అలాంటి ఆయుర్వేద మూలికలలో తిప్ప తీగ ఒకటి.. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తిప్పతీగను ఆయుర్వేద మందుల్లో కూడా విరివిగా వాడతారు.. మీరు యూరిక్ యాసిడ్ సమస్యతో పోరాడుతుంటే తిప్పతీగ ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటుంది. గిలోయ్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ అంశాలు పుష్కలంగా కనిపిస్తాయి. ఇది యూరిక్ యాసిడ్ లక్షణాలను తగ్గిస్తుంది.

తిప్పతీగను రోజూ వాడటం ప్రయోజనకరంగా ఉంటుంది. తిప్పతీగ తాజా ఆకులు, కాండం కోసి బాగా ఎండబెట్టి పొడిగా రుబ్బుకోవాలి. 1 గ్లాసు నీరు, కొంచెం పొడిని ఒక గిన్నెలో వేసి సగం అయ్యే వరకు మరిగించాలి. తరువాత దానిని వడకట్టి త్రాగాలి. ఇది క్యాన్సర్, మధుమేహాన్ని కూడా నివారిస్తుంది.

ఎన్నో సమస్యలకు తిప్పతీగ రామబాణం..

తిప్పతీగలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహం, గుండె జబ్బులను నియంత్రించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## ప్లేయింగ్ 11 నుంచి రోహిత్, కోహ్లీ ఔట్.. తొలి వన్డేకు ముందే షాకింగ్ అప్డేట్..

ప్రస్తుత కాలంలో ఆస్ట్రేలియా బౌలర్లను ఎక్కువగా ఓడించింది విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే. స్వదేశంలో అయినా, ఆస్ట్రేలియా గడ్డపై అయినా, ఈ ఇద్దరు బ్యాటర్స్ అవకాశం దొరికినప్పుడల్లా కంగారూ బౌలర్లను చిత్తుగా ఓడించారు. కానీ, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అలా నమ్మలేదేమో. దీంతో అతను రోహిత్ లేదా విరాట్ కోహ్లీ లేని ఇండియా-ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. ఆశ్చర్యకరంగా, పాట్ కమ్మిన్స్ ఈ జట్టులో బుమ్రాను కూడా చేర్చుకోలేదు. అతను ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు కూడా అవకాశం ఇవ్వలేదు. కమ్మిన్స్ తన ఆల్ టైమ్ ఇండియా-ఆస్ట్రేలియా కంబైన్డ్ ప్లేయింగ్ %శ×%ను స్టార్ స్పోర్ట్స్‌తో పంచుకున్నాడు. ఇందులో ఎనిమిది మంది ఆస్ట్రేలియన్లు, ముగ్గురు భారతీయ రిటైర్డ్ ఆటగాళ్ళు ఉన్నారు. పాట్ కమ్మిన్స్ తన ప్లేయింగ్ %శ×%లో ఓపెనర్లుగా డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్‌లను చేర్చుకున్నాడు. బ్యాటింగ్ క్రమంలో వారి తర్వాత రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్ ఉన్నారు. కమ్మిన్స్ భారత జట్టు నుంచి ధోని, జహీర్ ఖాన్ ఇద్దరినీ ఎంపిక చేసుకున్నాడు. అతను షేన్ వార్న్, బ్రెట్ లీ, గ్లెన్ మెక్‌గ్రాత్ వంటి బౌలర్లను తన జట్టులో చేర్చుకున్నాడు.డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్, ఎంఎస్ ధోని, షేన్ వార్న్, బ్రెట్ లీ, జహీర్ ఖాన్, గ్లెన్ మెక్‌గ్రాత్.విరాట్ %-% రోహిత్‌పై కన్ను..

పాట్ కమ్మిన్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చకపోయినా, విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్ళు ఆస్ట్రేలియాలో తమ ప్రతిభను చూపించబోతున్నారని అతను అంగీకరించాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో వారు ఆడటం ఇదే చివరిసారి కావచ్చు. కాబట్టి ఈ సిరీస్ చాలా ప్రత్యేకమైనదిగా నిరూపితమైంది. విరాట్, రోహిత్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో బలమైన రికార్డును కలిగి ఉన్నారు. ఆస్ట్రేలియాలో సగటున 50 కంటే ఎక్కువ పరుగులు చేశారు. మరి ఈసారి ఏం జరుగుతుందో చూడాలి.




## 3 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు.. కట్‌చేస్తే.. నంబర్ 1తో గిల్ ప్లేస్‌కే ఎసరెట్టేశాడుగా..

క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. ఇటీవల ముగిసిన బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఏకంగా 11 వికెట్లు పడగొట్టి, రెండో వన్డేలో 5 వికెట్ల ప్రదర్శన చేసి అఫ్గానిస్థాన్ జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు.వన్డే నంబర్ 1 బౌలర్‌గా రషీద్.. బంగ్లాదేశ్‌పై రషీద్ ఖాన్ చూపించిన స్పిన్ మాయాజాలం కారణంగానే అతను మరోసారి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నారు.

మూడు వన్డేల సిరీస్‌లో రషీద్ మొత్తం 11 వికెట్లు తీశాడు. ఇది అతని అసాధారణ ఫామ్‌కు నిదర్శనం. అలాగే, రెండో వన్డేలో కేవలం 25 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం అతని కెరీర్‌లో మరో ఫైవ్ వికెట్ హాల్‌గా నమోదైంది.

ఇటీవల వన్డేల్లో 200 వికెట్లు పూర్తి చేసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా కూడా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించారు. అంతేకాకుండా, వన్డేలు, టీ20లలో కలిపి 200ం వికెట్లు, 150ం వికెట్లు తీసిన ఏకైక ఆసియా బౌలర్‌గా కూడా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు.

శుభ్‌మన్ గిల్‌పై పెరిగిన ముప్పు..!

రషీద్ ఖాన్ నంబర్ 1 బౌలర్‌గా తిరిగి రావడంతో, ప్రస్తుతం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నెం. 1 స్థానంలో ఉన్న టీమ్ ఇండియా యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పోటీ మరింత పెరిగింది.

ఐసీసీ ర్యాంకింగ్స్ తాజా పరిస్థితి..

శుభ్‌మన్ గిల్: ప్రస్తుతం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

రషీద్ ఖాన్: వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నారు.

రషీద్ ఖాన్ తన బౌలింగ్‌తో అద్భుతాలు సృష్టిస్తుండగా, అదే సిరీస్‌లో అఫ్గాన్ బ్యాటర్ ఇబ్రహీం జాద్రాన్ బ్యాటింగ్‌లో అదరగొట్టి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలు మెరుగుపరుచుకుని ఏకంగా రెండో ర్యాంకుకు చేరుకోవడం విశేషం.




Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.